క్లుప్తంగా

రీ సర్వేకు 640 అర్జీలు


కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి

సామర్లకోట: మండల పరిధిలో నిర్వహించిన 17 రీ సర్వే గ్రామ సభలలో భూ సమస్యలపై 640 అర్జీలు వచ్చినట్టు తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ అక్టోబరు 22 నుంచి నవంబరు 26 వరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రీ సర్వే అవగాహన సభలు నిర్వహించినట్టు తెలిపారు. వచ్చిన అర్జీలల్లో ఆయా గ్రామాలలో 354 పరిష్కరించామని, మిగిలిన అర్జీలను డిసెంబరు 20 లోగా పరిష్కరిస్తామని తెలిపారు.

భక్తి శ్రద్ధలతో సోమనాథేశ్వర రథయాత్ర


సామర్లకోట వచ్చిన సోమనాథేశ్వరుని దర్శించుకున్న భక్తులు

సామర్లకోట: గుజరాత్ రాష్ట్రంలోని సోమనాథేశ్వరుని రథయాత్ర బుధవారం భక్తి శ్రద్ధలతో సాగింది. అంబటివారి తోటలోని బ్రహ్మకుమారి ఆనంద భవనం నుంచి మఠంసెంటర్‌లోని వీరభద్ర రామాలయానికి చేరిన రథానికి దీపోత్సవం నిర్వహించారు. బ్రహ్మకుమారి జ్ఞానమందిరం సామర్లకోటలో ఉండడంతో అక్కడి ప్రజలకు సోమనాథేశ్వర వజ్రలింగ దర్శనం కల్పించారు.

పంచారామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు


సామర్లకోట పంచారామ క్షేత్రంలోని స్వామి వారు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రం బాలాత్రిపుర సుందరి సమేత కుమారా రామ భీమేశ్వర ఆలయంలో కార్తిక మాసం సందర్భంగా బుధవారం భక్తుల రద్దీ కొనసాగింది. ఆలయంలో గోపూజ, స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఘనాపాటి శ్రీపాదరాజశేఖర శర్మ ఆధ్వర్యంలో లక్షపత్రి పూజ నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ధ్వజస్తంభం వద్ద ఈఓ బళ్ల నీలకంఠం, ఉత్సవ కమిటీ చైర్మన్ కంటే బాబు దంపతుల ఆధ్వర్యంలో ఆకాశ దీపానికి పూజలు చేశారు. భక్తుల శివనామస్మరణలో ఆకాశదీపాన్ని ధ్వజ స్తంభం శిఖర భాగంలో ఏర్పాటు చేశారు.
కార్తిక మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి జ్యోతిర్లింగార్చన ఏర్పాటు చేశారు. దేవస్థానానికి రూ.2,500 చెల్లించి లక్ష పత్రి పూజ చేయించుకున్న వారి కోసం ఆలయ దీపారాధన సంఘ సభ్యులు జ్యోతిర్లింగార్చను ఏర్పాటు చేస్తున్నారు. లక్షపత్రి పూజలు అనంతరం జ్యోతిర్లింగానికి పూజలు చేసి దీపాలు వెలిగించారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక


ఎంపికైన విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పిఠాపురం: పట్టణంలోని బాదం మాధవరావు బాలికల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23, 24 తేదీల్లో కాకినాడలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన దొడ్డి భాను, మణిరాజేశ్వరి విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ఉపాధ్యాయులు తెలిపారు. ఎంపికై న విద్యార్థినులను ఉపాధ్యాయులు, అధికారులు అభినందించారు.

చంద్రశేఖరస్వామి ఆలయంలో భారీ అన్నదానం


చంద్రశేఖరస్వామి ఆలయంలో అన్నదానం

సామర్లకోట: స్థానిక పాత సామర్లకోటలో కొలువై ఉన్న చంద్రశేఖరస్వామి ఆలయంలో బుధవారం రాత్రి భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్తిక మాసం ముగింపును పురస్కరించుకుని ఆలయ కమిటీ, భక్త సంఘం కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు దవులూరి సుబ్బారావు, కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీనారాయణ, జట్ల మోహన్, చిట్టూరి లక్ష్మణరావు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సేవలందించారు.

అసలే ఇరుకు.. ఆపై మరో కట్టడం!

- ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో అనుమతి లేని నిర్మాణాలు
- మరింత ట్రాఫిక్ సమస్యకు అవకాశం


పెద్దాపురం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అనధికార షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు


ప్రమాదాలకు కారణమవుతున్న ఇరుకైన మార్గం

పెద్దాపురం: అసలే ఇరుకు మార్గం.. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన కూడలి.. ఆర్టీసీ బస్సు మలుపు తిప్పుతుండగానే ఎన్నో ప్రమాదాలు జరిగిన ప్రదేశం.. ఇదిలా ఉంటే స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో అనధికార నిర్మాణాలకు తెరలేపడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెద్దాపురం ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక నుంచి బస్సులు తిరిగే మలుపు అత్యంత ప్రమాదకరం. అటువంటి ఇరుకు దారిని ఆనుకుని ఆర్టీసీ కాంప్లెక్స్ షాపింగ్ నిర్మాణమంటూ ఓ వ్యక్తి అనధికార కట్టడాన్ని చేపట్టడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఆ ప్రాంతం ప్రమాదాలు జరిగేదని తెలిసినా ప్రభుత్వ శాఖల సమన్వయ లోపంతో ఈ అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఆ స్థలం ఆర్టీసీదని వారు చేతులెత్తేస్తున్నారు. ఈ నిర్మాణం చేపడితే ట్రాఫిక్ మరింత స్తంభించే అవకాశం ఉంది. అయినప్పటికీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడంపై ఇక్కడి ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంపై సరైన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పట్టణంలో చర్చనీయాంశంగా

వాణిజ్య సముదాయ నిర్మాణాలకు సంబంధించి ముందస్తుగా మున్సిపల్ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉన్నా అవేమీ లేకుండానే నిర్మాణాలు సాగించడం చర్చనీయాంశమైంది. ఈ విషయంలో పట్టణ ప్రణాళికాధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో మున్సిపల్ ఆదాయానికి భారీ గండిపడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్‌కు వచ్చే వారికి అటు, ఇటు రాకపోకలు పూర్తి స్థాయిలో స్తంభించే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. దీనిపై ఆర్టీసీ డిఎం మనోహర్‌ను వివరణ కోరగా కాంప్లెక్స్‌ను ఆనుకుని ఉన్న స్థలంలో తాత్కాలిక నిర్మాణాలు చేపట్టామన్నారు.

ఆర్టీసీ అధికారులకు లేఖ రాశాం



ఆర్టీసీ కాంప్లెక్స్‌లో వాణిజ్య సముదాయాల నిర్మాణంపై ఎటువంటి అనుమతులు లేవు. దీనిపై సంబంధిత అధికారులకు లేఖ కూడా రాశాం. నిర్మాణ స్థలాన్ని మున్సిపాలిటీ గతంలో రవాణా శాఖకు అప్పగించడంతో ఆ శాఖ ద్వారానే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణమవుతోంది. భవిష్యత్‌లో రోడ్డు విస్తరణ చేపడితే తొలగించాల్సి ఉంటుందని, ప్రజలు ఇబ్బందులు కలుగకుండా నిర్మాణం చేపట్టాలని సూచించాం.

– కేవీ పద్మావతి, మున్సిపల్ కమిషనర్, పెద్దాపురం

వరివడిగా పంట ఒబ్బిడి

కొత్తపల్లి: తుపాన్ హెచ్చరికలతో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి పంటను వడివడిగా ఒబ్బిడి చేసుకుంటున్నారు. పొలాల్లో కోసి పనలపై ఉన్న వరి పంటను రక్షించుకునేందుకు రైతులు నానాపాట్లు పడుతున్నారు. పలు గ్రామాల్లో రైతులు కోతదశకు చేరిన పంటను యంత్రాల ద్వారా కోయించి ఒబ్బిడి చేసుకుంటున్నారు. కోత కోసి పొలాల్లో పనలపై ఉన్న పంటను రక్షిత ప్రాంతానికి తరలించి కుప్పలు వేస్తున్నారు. నూర్చిని ధాన్యాన్ని బరకాలతో భద్రపరుస్తున్నారు. పిఠాపురం నియోజకవర్గంలోని కొత్తపల్లి, పిఠాపురం, గొల్లప్రోలు మండలాల్లో వరికోతలు, పంట ఒబ్బిడి పనులు జోరుగా సాగుతున్నాయి. రైతులు పంట ఒబ్బిడి పనుల్లో బిజీ అయ్యారు. తుపాను కారణంగా రైతులు వరికోతలు వాయిదా వేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.


కొత్తపల్లి మండలంలో మెషీన్‌తో వరికోతలు


వాకతిప్పలో వరి కుప్ప వేస్తున్న రైతు


పంటను ఒబ్బిడి చేస్తున్న రైతు

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం


పిఠాపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది



కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యాయవాది శ్రీవాణి


బాల్య వివాహాల వ్యతిరేక ర్యాలీలో పాల్గొన్న అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు

పెద్దాపురం: బాల్య వివాహాలు లేని భారతదేశాన్ని నిర్మిద్దామని మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి, ఎంపీడీఓ శ్రీలలిత అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం నుంచి మున్సిపల్ సెంటర్ వరకు బాల్య వివాహాలపై కొవ్వొత్తులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ ఉష అధ్యక్షతన జరిగిన ర్యాలీని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్య వివాహాలపై తల్లిదండ్రులు పూర్తి అవగాహనతో మెలగి ఉండాలన్నారు. వివాహ వయస్సు వచ్చే వరకు వివాహాలు చేయకూడదన్నారు. అలా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు చంద్రకళ, బీబీ, నిర్మల, మంగ, ఐసీడీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికల హక్కుల రక్షణ అందరి బాధ్యత

సామర్లకోట: బాలికల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని న్యాయవాది కొర్లమండ శ్రీవాణి అన్నారు. బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బచ్చుఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బుధవారం సాయంత్రం ఆమె పాల్గొన్నారు. బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు, బాలికల విక్రయాలు, గృహహింస, వరకట్నం వంటి సమస్యల నుంచి బయట పడడానికి మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా మానవహక్కుల సంఘ అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ అధ్యక్షత వహించగా సంఘ సభ్యులు ఎస్.రెహమాన్, కుంచే నానిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కొవ్వొత్తులతో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

సామర్లకోట: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ కె.హిమమహేశ్వరి, ఏపీఎం సీహెచ్ జగదీశ్వరి, ఐసీడీఎస్ సీడీపీఓ ఉష అన్నారు. బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అనేక రకాల వ్యాధుల బారిన పడి చిన్న తనంలోనే మహిళలు చనిపోతున్నారని అన్నారు. ఈ మేరకు ఎక్కడ బాల్య వివాహాలు జరిగినా అధికారులకు తెలియజేయాలన్నారు. మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ మేరకు మండల మహిళా సమాఖ్య కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సంఘ ప్రతినిధులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణపై అవగాహన

పిఠాపురం: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ప్రముఖ వైద్యుడు జయరాం అన్నారు. పిఠాపురం పట్టణంలో బుధవారం బాల్య వివాహాల నిర్మూలన, మహిళలు, చిన్నారులపై జరుగుతున్న వేధింపుల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పనిచేసే చోట లైంగిక వేధింపులకు గురైతే ఎలా రక్షణ పొందాలో వివరించారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తారన్నారు. పోక్సోచట్టం, గుడ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం వైద్య సిబ్బంది, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కట్టమూరులో 'పొలం పిలుస్తోంది'


కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్

పెద్దాపురం: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి విజయ్‌కుమార్, పెద్దాపురం మండల వ్యవసాయ శాఖ ఏడీఏ ఎస్.దైవకుమార్ అన్నారు. మండలంలోని కట్టమూరు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏఓ సంజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో పీపీసీ సిబ్బందిని నియమించినట్టు తెలిపారు. రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ఏఈఓలు ప్రసాద్, రాగ ప్రవంతి వ్యవసాయ సహాయకులు సత్తిబాబు, రైతులు పాల్గొన్నారు.

స్కూల్ పిల్లల ఆటోలపై కేసులు


అధిక సంఖ్యలో ప్రయాణిస్తున్న చిన్నారుల ఆటోతో ట్రాఫిక్ ఎస్సై రత్నం తదితరులు

కాకినాడ రూరల్: పిఠాపురంలో రోడ్డులో అచ్చంపేట జంక్షన్ సమీపంలో ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలో భాగంగా బుధవారం పరిమితికి మించి స్కూల్ పిల్లలతో పయణిస్తున్న 15 ఆటోలపై కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ ఎస్సై రత్నం తెలిపిన వివరాల మేరకు ట్రాఫిక్ సీఐ రామారావు ఆదేశాల మేరకు స్కూల్ పిల్లలతో నడుపుతున్న ఆటోలను తనిఖీ చేశామన్నారు. అధిక సంఖ్యలో ఆటోలలో చిన్నారులు ఉండడంతో కేసులు నమోదు చేసి ఒక్కొక్క ఆటోకు రూ.500 చొప్పున జరిమానా విధించామన్నారు.

జగనన్న కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

సాక్షి ఇంపాక్ట్

సామర్లకోట: పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామంలోని జగనన్న కాలనీలో బుధవారం ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. జగనన్న కాలనీలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను మరో ప్రదేశంలోనికి తీసుకు వెళ్లడానికి సుమారు ఏడు నెలల క్రితం ఆరు ట్రాన్సుఫార్మర్లు తొలగించారు. వాటిని తరలిస్తున్న సిబ్బందిని స్థానికులు అడ్డుకోవడంతో వారు అక్కడే వదలి వెళ్లిపోయారు. ఈ నెల 25వ తేదీన సాక్షి దినపత్రికలో 'ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చరూ' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ట్రాన్సుకో అధికారులు స్పందించి వాటిని జగనన్న కాలనీలో ఏర్పాటు చేశారు. ఈ మేరకు జగనన్న కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు.


జగనన్న కాలనీలో ట్రాన్సుఫార్మర్లు అమరుస్తున్న ట్రాన్స్‌కో సిబ్బంది

శిక్షణ పూర్తి


శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేసిన అధికారులు

సామర్లకోట: జల్‌జీవన్ మిషన్ విజయవంతానికి ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయించింది. ఈ మేరకు స్థానిక న్యాక్ శిక్షణ కేంద్రంలో ప్రతి గ్రామం నుంచి మహిళా సంఘాలకు చెందిన ఇద్దరు లబ్ధిదారులను ఎంపిక చేసి శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మొదటి బ్యాచ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. జిల్లా పరిధిలో 720 మందికి శిక్షణ ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు 53 మందికి శిక్షణ ఇచ్చామని న్యాక్ ఏడీ జె.రాజు తెలిపారు. 37 రోజుల పాటు నిర్వహించిన శిక్షణలో గృహ అవసరాలకు సంబంధించి ఎలక్ట్రికల్, ప్లంబింగ్, మెషినరీలపై శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి బుధవారం సాయంత్రం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఎంఎస్ స్వామి, న్యాక్ ప్రాజెక్టు మేనేజరు హనుమాన్ చౌదరి, డీఆర్‌డీఏ అధికారి రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా బజార్‌కు విశేష స్పందన


సామర్లకోటలో ఏర్పాటు చేసిన మెప్మా బజార్

సామర్లకోట: స్థానిక సంతమార్కెట్‌లో బుధవారం ఏర్పాటు చేసి మెప్మా బజార్ ఎంతగానో ఆకట్టుకుంది. మెప్మా సిబ్బంది ప్రజలకు ఉపయోగపడే వస్తులను తయారు చేసి ప్రదర్శించడంతో పాటు విక్రయాలు చేపట్టారు. తక్కువ ధరలకు మెప్మా బజార్‌లో సరకులు లభించడంతో వినియోగదారులు అధిక సంఖ్యలో వచ్చి కొనుగోలు చేశారు. అర్బన్ పరిధిలోని స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు తినుబండారు, వస్త్రాలు, అల్లికల వస్తువులు, డ్రైఫ్రూట్స్, ఆట వస్తువులు తయారు చేసి విక్రయానికి ఉంచారు. ఈ కార్యక్ర మంలో మెప్మా ఇన్‌చార్జి సిటీ మేనేజరు పి.ప్రసాద్‌బాబు, సీఓ బి వెంకటలక్ష్మి, డీఓ ఎం.రామోజీరావు, ఆర్పీలు పాల్గొన్నారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కోయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రూఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకుళం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55